## గౌరవ న్యాయమూర్తి శ్రీ.సి.ప్రవీణ్ కుమార్

## రిట్ పిటిషన్ నెంబరు. 20600/2012

**ఉత్తర్వు:**

పుల్లారెడ్డి భార్యయైన అంకాళమ్మ సేవింగ్ బ్యాంకు ఖాతా నెం .13738 లో ఉన్న రూ.1,35,845/-ల మొత్తమును అందు జమయైన వడ్డీతో కలసి చెల్లించుటకు నిరాకరించిన ప్రతివాదులు 1 మరియు 2 ఆంధ్రా బ్యాంకు చర్యను , లేటు పుల్లారెడ్డి సోదిరియైన దాసరి పుల్లమ్మ న్యాయ వ్యతిరేకమైనదని ,నిరంకుశమైనదని మరియు భారత రాజ్యాంగములోని , నిబంధనలు 14 మరియు 21 క్రింద, సవాలు చేస్తూ ప్రస్తుత రిట్ పిటిషన్ వేసెను.

వై.ఎస్.ఆర్. జిల్లాలోని శ్రీయుతులు రామకృష్ణ కెమికల్స్ లో ఉద్యోగియైన పుల్లారెడ్డి, తేది.02-11-2000లో చనిపోయినట్లుగా, రిట్ పిటిషను బలపర్చుటను దాఖలు చేసి ప్రమాణ పత్రములోని అంశములు తెల్పుచున్నవి . పేర్కొనిన పుల్లారెడ్డికి సంతానము లేదు మరియు రూ .1,50,000/- మొత్తమును సొమ్మును చనిపోయిన – పదవీవిరమణ లబ్ధిగా, అంకాళమ్మ పేరు గల ఆయన భార్య స్వీకరించినది.చెప్పబడిన ఆ మొత్తము సొమ్మునుండి , రూ.1,05,845/-లు రెండవ ప్రతివాది / ఆంధ్రాబ్యాంకు, తాడిపత్రి శాఖలోపొదుపు ఖాతా నెంబరు .13738లో జమ చేసినది .తేది.22-01-2001న అంకాళమ్మ చనిపోయినది .తన సోదరుడు /పుల్లారెడ్డికి తాను ఏకైక వారసురాలుగా హక్కు కోరుచు, తన క్లెయిమును పరిష్కరించమని వదిన /అంకాళమ్మ చెప్పబడిన బ్యాంకు కర్నూలు

ప్రాంతీయ ఆఫీసు వద్దకు వెళ్లినది .ఏదో ఒక కారణము మీద వారు అంశమును వాయిదా వేయుచుండుట వలన, తన కడప న్యాయ వాది ద్వారా తేది .30-01-2001న క్లెయిమ్ పరిష్కారము కొరకు నోటీసు జారీ చేయించినది .జూన్ నెల 2001లో మూడవ ప్రతివాదియైన , చెప్పబడిన అంకాళమ్మ సోదరుడు కూడా చెప్పబడిన సొమ్ముపై హక్కు కోరుతున్నట్లు పేర్కొనుచూ , నోటీసునకు సమాధానము వచ్చినది . ఇద్దరు ప్రత్యర్థి క్లెయిమ్ దారులు ఉన్నందు వలన , ఏ ఒక కక్షిదారునుకి , ఆ సొమ్ము చెల్లించబడదనియు చెప్పబడినది మరియు , క్లెయిమ్ పరిష్కరించుటలో బ్యాంకుకు వీలు కల్పించుటకు, అర్హత గల న్యాయస్థానము నుండి ఉత్తర్వు పొందలేనని అర్జీదారునికి సలహా ఇవ్వబడినది.జవాబు నోటీసులోని అంశముల దృష్ట్యా , ప్రస్తుత అర్జీదారుడు , రూ.1,35,845/-ల సొమ్మునకు, వారసత్వహక్కు ధృవపత్రమును జారీ చేయుటను కోరుతూ , కడప, సీనియర్ సివిల్ న్యాయమూర్తి, కోర్టులో ఎస్ .ఒ.పి.నెం.6/2002ను దాఖలు పర్చెను .పై ఒ .పి.లో మూడవ ప్రతివాదిచే ఎదుర్కోనబడినది మరియు తేది .24-06-2011 డిక్రీ ద్వారా , పూర్తి విచారణ నిర్వహించిన తరువాత కోర్టు అనుకూలముగా పరిష్కరించినది .దీని వలన వ్యధితుడైన మూడవ ప్రతివాది,30.09.2009 న కొట్టివేయబడిన కడప ప్రిన్సిపాల్ జిల్లా న్యాయమూర్తి , న్యాయస్థానములో ఎ.ఎస్.నెం.38/2005 అనునటువంటి అప్పీలును దాఖలు చేసెను .ఆ తరువాత , ఈ న్యాయస్థానములో సి .ఆర్.పి.నెం.418/2010 దాఖలు చేయబడినది మరియు అది కూడా తేది . 19-04-2010న కొట్టివేయబడినది .ప్రతివాదులు నెం .1 మరియు 2లను తన పక్షములో క్లెయిమ్

పరిష్కరించమని కోరుతూ , ఈ సి .ఆర్.పి. కొట్టివేయబడిన తరువాత , ప్రస్తుత అర్జీదారు , కోర్టు జారీ చేసియున్న తీర్పు , మరియు డిక్రీలను , వారసత్వ పత్రముతోపాటు సమర్పించెను .ప్రతివాదులు 1 మరియు 2 ల నుండి ఎటువంటి చర్యలు లేనందున , నోటీసు అందుకున్న ఒకవారములోగా క్లెయిమ్ పరిష్కరించ వలెనని రెండవ ప్రతివాదిని కోరుతూ , తేది.01-08-2011న నోటీసు అర్జీదారుడు ఇప్పించెను.బ్యాంకు నిబంధనల ప్రకారం అర్జీదారుని నుండి, సుమారు మూడు సంవత్సరముల వరకు ఎటువంటి స్పందన లేనందున మరియు ప్రస్తుతం అమలు లో ఉన్న చట్టము ప్రకారం , మృతురాలు అంకాళమ్మ, నామినీ పక్షములో క్లెయిమ్ పరిష్కరించుటను బ్యాంకు నిర్బంధించబడినదని పేర్కొనుచు, తేది.20-09-2011 నోటీసునకు సమాధానము ఇవ్వబడినది . పేర్కొనబడిన మూడవ ప్రతివాది పక్షములో క్లెయిమ్ పరిష్కరించుటలో , ప్రతివాది చర్యను సవాలు చేస్తూ ప్రస్తుత రిట్ పిటిషను దాఖలు చేయబడినది.

మూడవ ప్రతివాదిపై నోటీసు అందచేయబడినప్పటికీ , ఆయన నుండి స్పందన లేదు.ప్రతివాదులు 1 మరియు 2, రిట్ పిటిషన్లో పేర్కొనిన అంశములను , తిరస్కరించుచూ వారు కౌంటర్ ను దాఖలు చేసినారు . వారి శాఖలో మృతురాలు అంకళామ్మ పొదుపు బ్యాంకు ఖాతాదారు మూడవ ప్రతివాదిని , పేర్కొన్న ఖాతాలో నామినీగా నియమించబడినదనుట వారి యొక్క కేసు . తేది.04-06-2001 నాటి జవాబు నోటీసు తరువాత , బ్యాంకునకు ఎటువంటి సమాచారము లేనందున, మృతురాలి నామినీ పక్షములో క్లెయిము పరిష్కరించుటకు బ్యాంకు నిర్బందించబడినది.ఇంకా

చెప్పబడినది ఏమనగా , బ్యాంకింగ్ నిబంధనల చట్టము , 1949లోని విభాగము 45 జడ్ ఏ , క్రింద ఏకైక ఖాతాదారుడు యొక్క అన్ని హక్కులకు , అది వేరుగాఉన్నా లేక నిర్ధిశి ంచబడిన విధముగా రద్దు చేయబడినట్లయితే తప్ప, నామినీ అర్హుడై ఉండును .పైన పేర్కొన దృష్ట్యా, రిట్ పిటిషనులో కోరబడిన పరిహారము అనుమతించ జాలమని చెప్పబడినది.

రిట్ పిటిషనులో పేర్కొన అంశములను బలపర్చుచూ , అర్జీదారుని గౌరవ న్యాయవాది , అర్హత గల న్యాయస్థానము నుండి వారసత్వ ధృవ పత్రము పొందవలెనని అర్జీదారుని కోరి యుండి , మూడవ ప్రతివాది పక్షములో సొమ్ము విడుదల చేయుటలో బ్యాంకు తప్పిదము చేసినదని ,తీవ్రంగా వాదించెను. నోటీసు లేకుండా , లేక ధృవీకరణ పత్రము సమర్పించకుండా మూడవ ప్రతివాది పక్షములో సొమ్ము విడుదల చేసిన ప్రతివాది /బ్యాంకు యొక్క చర్య చట్టవ్యతిరేకమైనది మరియు సరియైనది కాజలదని , పేర్కొనబడినది.తన వాదనను బల పర్చుకొనుటకు , తేది.20-01-2004, "మాస్టర్ సర్క్యులేషన్ ఆన్ క్లైమ్స్" నా దృష్టికి తీసుకువచ్చెను.

వేరొక పక్క, బ్యాంకింగ్ నిబంధనల చట్టములో చేర్చబడిన, విభాగము 45 జడ్ ఏ నుండి జడ్ ఎఫ్, నామినీకి మాత్రమే సొమ్ము చెల్లించవలెనని మూల సూత్రమును పేర్కొనునని , మరియు వాది సూచించిన మార్గ దర్శకములు , చట్ట ప్రకార వారసుడు /నామప్రతిపాది కాకుండా ఇతర వ్యక్తి హక్కుకోరు సందర్భములో మాత్రమే వర్తించునని , బ్యాంకు తరపున హాజరైన గౌరవ స్టాండింగ్ కౌన్సిల్ వ్యతిరేకించెను.

చట్టములోని విభాగములు 45 జడ్ తో వ్యవహరించుటకు ముందు , హైదరాబాద్ ఆంధ్రాబ్యాంకు, ప్రధాన కార్యాలయము జారీ చేసిన, తేది.20-01-2004, సర్క్యులర్ నెంబరు.475, "మాస్టర్ సర్క్యులర్ ఆన్ క్లెయిమ్స్ ను " సంప్రదించుట ఉపయోగకరమైనది .మరణ వాదనల పరిష్కారానికి సంబంధించిన సర్క్యులర్ ప్రకారము , చెల్లదగు నామినీ ప్రతిపాదనలు నమోదు కాని సందర్భములో మరియు హక్కుకోరువారు వారి పత్రములు సమర్పించిన ఎడల , హక్కుకొరువారి సమక్షములో, శాఖవారు వాటిని పరిశీలించవలెను , కావల్సియున్న అన్ని పత్రములను నింపుటకు వారికి సహకరించవలెనని తెలుపుచున్నది . క్లెయిము సొమ్ము కన్నా రెండు రెట్లు విలువ గల ఇద్దరి హామీదారులను బద్దులుగా చేయిచూ , మరణ క్లెయిములను పరిష్కరించవలెనని , మరియు తెలియ చేయచున్నది. తిరిగి డిపాజిట్లు కొరకు సర్క్యులర్ కు అను బంధముగా ఉన్న నమూనా ప్రకారంగా హక్కుకోరుతున్నవారి వ్రాతపూర్వక సమ్మతిని పొందవలెనని క్లెయిము పత్రములతో పాటు దానిని సమర్పించవలెనని బ్యాంకు శాఖలు సలహా ఇవ్వబడినవి .అందున్న సొమ్ముతో సంబంధము లేకుండా, వారసుల నుండి వారసత్వ ధృవీకరణ పత్రము కొరకు బలవంతము చేయు అవసరమును పూర్తిగా ఉపసంహరించు కొనవలెనని , తన యొక్క , తేది.14-03-2000 నెంబరు.బిసి/148/09-07-007/99-2000 ద్వారా, భారత రిజర్వు బ్యాంకు యొక్క బ్యాంకుల నిర్వహణ మరియు అభివృద్ధి శాఖ, తెలుపుచున్నది. నష్టపరిహార హామీ పత్రము తీసుకొనుటతో పాటుగా , క్లెయిమ్ పరిష్కరించుటలో భద్రతలకు సంబంధించి బ్యాంకు వారు తగినట్లుగా చేపట్టవలెనని సర్క్యులర్

ఇంకను తెలుపుచున్నది .మృతుడు–డిపాజిటర్ యొక్క చట్టబద్ధ వారసుల మధ్య వివాదములన్న సందర్భములో లేక హక్కు కోరుటలో అందరు చట్టపర వారసులు చేరకపోయినట్ల యితే లేక డిపాజిట్టు దారుని ఏకైక చట్టబద్ధ వారసుడు , హక్కు కోరిన వాడైనట్లయితే , వారి యొక్క నిజాయితీ గురించి, బ్యాంకు కు , కనుక సహేతుకమైన అనుమానాలు ఉన్నట్లయితే , వారసత్వ ధృవీకరణ పత్రమును కోరవచ్చునని భారత రిజర్వు బ్యాంకు ఇంకనూ వివరించినది .అటువంటి సందర్భములో, వారసత్వ ధృవీకరణ పత్రమును లేక అర్హత గల న్యాయస్థానము నుండి సముచిత ఉత్తర్వును , సమర్పించుటను, కొరవచ్చునని బ్యాంకు శాఖలు సలహా ఇవ్వబడినవి.

నామినీ ప్రతివాదన లేనప్పుడు , లేక మృతుడు డిపాజిటరు యొక్క చట్టబద్ధమైన వారసుల మధ్య వివాదములున్నప్పుడు , లేక మొత్తము చట్టబద్ధమైన వారసులు కలియనప్పుడు , లేక, చట్టబద్ధమైన వారసుల యొక్క నిజాయితీపై కొంత సందేహమున్నప్పుడు , జాతీయము చేయబడిన బ్యాంకు శాఖలు వారసత్వ ధృవీకరణ పత్రము కొరకు నిర్బ ంధించవలెనని, పైన చెప్పబడిన దానిని చదువుట ద్వారా స్పష్టమౌతున్నది .నామినేషన్ విషయములో , చెప్పబడిన మాస్టర్ సర్క్యులర్ , ప్రభుత్వము జారీ చేసిన తేది . 29-03-1985 ఒక సర్క్యులర్ , ను సూచించినది , ఇతర వాటితో పాటుగా, నామినేషన్ కొరకు నిబంధన , అమలులోనికి వచ్చు తేది సమాచారము తెలియచేస్తుంది.దీనిని అనుసరించి , తేది. 29-03-1985 నుండి అమలులోనికి వచ్చిన , చట్టము 1/84 ద్వారా బ్యాంకింగ్ క్రమ బద్ధీకరణ చట్టము సెక్షన్ 45 జెడ్ఏ నుండి 45 జెడ్ ఎఫ్ లు

చేర్చబడినవి.నామినేషన్లు పొందుటకు అనుసరించవల్సిన జాగ్రత్తలు మరియు పద్ధతి క్రమములను సంబంధించి జారీ చేయబడిన సర్క్యులర్లతో ఇది వ్యవహరించును .డిపాజిట్టు దారుల సొమ్ము చెల్లింపు కొరకు నామినేషన్లతో వ్యవహరించే ,సెక్షన్ 45–జడ్ అవి ఈ క్రింది ప్రకారము చదువబడును:

“45 జీఏ: డిపాజిట్టుదారుల డబ్బు చెల్లింపు నామినేషన్:

(1) ఒక బ్యాంకింగ్ సంస్థ కనుక ఒకటి లేక ఎక్కువ వ్యక్తుల ఖాతాలో , డిపాజిటర్ కల్గియున్నట్లయితే,డిపాజిటర్ గాని లేక ఎక్కువ డిపాజిటుదారులు కలిసి ఉన్నట్లయితే , నిర్దేశించబడిన విధముగా , నామినేషన్ చేయవచ్చును ఏకైక డిపాజిటరు లేక మొత్తము డిపాజిటుదారుల చనిపోవుట సంభవించినచో , డిపాజిట్ చేసిన సొమ్మును బ్యాకింగ్ సంస్థ ద్వారా తిరిగి చెల్లించవలెను.

(2) ప్రస్తుత కాలానికి అమలులో ఉన్న ఏ ఇతర చట్టములో కలిగి యున్నప్పటికి ,లేక ఎటువంటి సాక్ష్యాధారములోను, వాగ్మూలము లేక వేరుగా ఉన్నా, అటువంటి డిపాజిట్ సంబంధించి, నిర్ధేశించిన పద్ధతిలో వారు ప్రతిపాదన చేయబడియుండగా , బ్యాంకింగ్ సంస్థ నుండి , డిపాజిట్ చేయబడిన సొమ్ము పొందు హక్కును ప్రసాదించును అని భావము , ఏకైక డిపాజిటుదారుడు లేక అందరు డిపాజిటుదారులు చనిపోయిన సందర్భములో గాని ఏదైనా , నామినీ ఏకైక డిపాజిటరు గాని , లేక మొత్తము డిపాజిటుదారుల గాని , వారి యొక్క సర్వహక్కులకు ఆ డిపాజిటుకు సంబంధించి ఆయన హక్కుదారుడు, అందరు ఇతర వ్యక్తులను మినహాయించి , డిపాజిటుదారునికి చట్టబద్ధనిగా ఏ వ్యక్తినైనా నామినేషన్ తేడాగా ఉన్నా లేక నిర్ధేశించిన విధంగా రద్దు చేయబడితే తప్ప.

(3) నామినీ మైనరు అయినట్లైతే, నిర్ధేశించిన పద్ధతితో,నామినీ ప్రతిపాదన చేయునపుడు, నిర్ధిశించిన విధానములో డిపాజిట్ దారునికి చట్టబద్ధునిగా ఏ వ్యక్తినైనా తన మరణ

సంధర్భములో,నామినీ ప్రతిపాదితుని మైనరుగా ఉన్నప్పుడే , డిపాజిట్ సొమ్మును తీసుకొనుటకు నియమింపవలెను.

(4) డిపాజిటుకు సంబంధించి, విభాగములోని నిబంధన ప్రకారముగా, బ్యాంకింగ్ సంస్థ చెల్లింపు తన భాధ్యత నుండి పూర్తి విడుదలను కలిగి యుండవలెను.

ఈ సెక్షన్ క్రింద చేయబడిన ఏవిధమైన చెల్లింపు , చేయబడిన వ్యక్తికి వ్యతిరేకంగా ఉండునట్టి , ఏ వ్యక్తి యొక్క హక్కు లేక దావా ను, సబ్ సెక్షన్ లోని ఏది కూడా ప్రభావితం చేయదు.

అటువంటి డిపాజిట్టుకు సంబంధించి , అందరు ఇతర వ్యక్తుల మినహాయింపుతో , నామినీ ప్రతిపాదన తేడాగా ఉన్నా లేక నిర్ధేశిత విధంగా రద్దు చేయబడితే తప్ప , ఏకైక డిపాజిట్టు దారుని మృతిపై గాని, లేక మొత్తము డిపాజిట్టుదారుల మృతిలో గాని ఏదైనా నామినీ ఏకైక డిపాజిటు దారుని లేక మొత్తము డిపాజిటు దారుల హక్కులను హక్కుదారుడని , సెక్షన్ 45జడ్ ఎ(2) యొక్క ఒక సారి పఠనము తెలియచేయును . తేదీ.20-01-2004 విభాగము 45 జె ఏ పఠనము , ప్రకారము సర్క్యులర్ తొలి భాగము నామినేషన్ లేని సంధర్భములో వారసత్వ ధృవీకరణ పత్రము గురించి గట్టిగా వ్యవహరిస్తుందని మరియు నామినేషన్ విషయములో ఏకైక డిపాజిటర్ యొక్క సర్వహక్కులు చట్టం లోని 45 జెడ్ ఏ క్రింద నామిని మాత్రమే అర్హత కలిగి ఉంటాడు .పేర్కొనబడిన అంశముతో వ్యవహరించుచూ, రామ్ చందర్ తల్వార్ మరియు ఇంకొకరు మరియు దేవేందర్ కుమార్ తల్వార్ మరియు ఇతరులు1తీర్పులో సర్వోన్నత న్యాయస్థానము ఈ క్రింది విధముగా చెప్పినది: [1]

" తన మరణము తరువాత , సెక్షన్ 45-జడ్-ఏ(2) నామినీని మాత్రమే డిపాజిట్టుదారుని స్థానములో ఉంచును మరియు ఖాతాలో ఉన్న సొమ్మును పొందుటకు ప్రత్యేకమైన హక్కు కలిగియుండును.డిపాజిట్టు దారుని ఖాతకి సంబంధించిన వరకు ఇది డిపాజిట్టు దారునికి సర్వహక్కులు ఇచ్చుచున్నది .కానీ అది ఊహించని విధముగా నామినీని ఖాతాలో ఉన్న *డబ్బు*

[1](2010)10 SCC 671

*యజమానిని చేస్తుంది.బ్యాంకు వ్యవహారములకు సంబంధించి చట్టమును బలీయముగా* చేయుటకు మరియు సవరణ చేయుటకు బ్యాంకు వ్యవహార క్రమబద్ధీకరణ చట్టము శాసనముగా చేయబడినదని , *గుర్తించుకొనవల్సిన అవసరమున్నది.ఇది వారసత్వ ప్రశ్నకు సంబంధించినది కాదు. సెక్షన్ 45-జడ్-ఏ(2) యొక్క ధర్మం* ప్రకారము , నామినీ పొందదగిన మొత్తము సొమ్ములు , మృత్తుదు- డిపాజిట్టుదారుని యొక్క ఆస్తిలో భాగమై ఉండునో డిపాజిట్టుదారుని సంరక్షకుడై యుండెనో అందువలన అవి వారసత్వ నిబంధన ప్రకారము ప్రాప్తించును. ”

అదే **ప్రకారముగా,విషిన్ ఎన్. ఖాన్ చందాని మరియు ఇంకొకరు మరియు విద్యా లాచ్మందాస్ ఖానందాని**[2] మరియు ఇంకొకరు2లో సర్వోన్నత న్యాయస్థానము ఈ క్రింది విధంగా తీర్పు చెప్పినది:

“7 వారి యొక్క తగిన కోర్టు ఫీజు చెల్లింపు మీద మరియు ఎస్టేట్ పన్ను ధృవీకరణ పత్రములోబడి,తానే సీనియర్ డివిజన్ , సివిల్ న్యాయమూర్తి కోర్టులో దాఖలైన దరఖాస్తుకు అనుబంధములు ఎ మరియు బి లలో విరించబడిన ఋణములకు సంబంధించి, వారసత్వ ధృవీకరణ పత్రములను ప్రతివాదుల పక్షములో జారీ చేయవలెనను ఆదేశములతో , ఈ పరిస్థితులలో , దావా అనుకూలముగా పరిష్కరించబడినది .కానీ అనుబంధము ఏలో ఉన్న మరియు ఎస్ .1.నెంబర్లు. 17 నుండి 26 మరియు అనుబంధము బిలోని ఎస్ .ఎల్.నెంబర్లు.1 నుండి 4ల, జారీ పొదుపు పత్రముల క్రింద చెల్లించవల్సియున్న రుణములు కారణముగా , చెల్లించవల్సియున్న సొమ్మును , ప్రతివాదులు ప్రత్యక్షముగా తీసుకొనుటకు అర్హులు కాజాలరు .చట్టము, సెక్షన్ 8లోని, సబ్ సెక్షన్ (2) షరతులపై హామీని, థానే, సీనియర్ డివిజన్, సివిల్ న్యాయమూర్తి కోర్టులో, సమర్పించి, పైన పేర్కొన్న భారతీయ పొదుపు పత్రములలోనామినీ ఉన్న అప్పీలు దారులు రావాల్సిన సొమ్మును తీసుకొనుటకు అర్హులని తీర్పు చెప్పబడినది .నామినీలుగా ఉన్న జాతీయ పొదుపు పత్రముల కారణముగా అప్పీలు దారులు

[2](2000)6 Supreme Court Cases 724

స్వీకరించిన సొమ్ము, బాకాయి సొమ్ములు లేక చట్టబద్ధమైన ఇతర చెల్లింపులు చేయుట లేక విడుదల వంటివి ఏవైనా ఉన్నట్లైతే వాటి మినహాయింపు తరువాత ప్రతివాదులకు చెల్లింపవలెను . ఖర్చులు సులభము చేయబడును. ఆ ప్రకారముగా ఉత్తర్వు జారీ చేయబడినది.

పైన పేర్కొనబడిన తీర్పు మరియు చట్టము యొక్క సెక్షన్ 45–జడ్ ఏ ని పరిగణించుచూ , ఖాతాలోని ఆదాయానికి నామినీ సంరక్షకుడుగా ఉండును మరియు చట్టబద్ధ వారసులు ఏమైనా క్లెయిమ్ చేసినట్లైతే , దానిని వారసత్వ నిబంధనల ప్రకారము పరిష్కరించవలెనని , స్పష్టమౌతున్నది. అంకాళమ్మ పేరు మీదున్న పొదుపు బ్యాంకు ఖాతాలో మూడవ ప్రతివాది నామిని సాక్ష్యాధారములు వెల్లడైనది.

ఈ దశలో, జవాబు నోటీసులో, ప్రతివాది/బ్యాంకు అధికారులు, వారంతట వారే, వారసత్వ ధృవ పత్రమును తెచ్చుకోవలెనని , వారసత్వ ధృవ పత్రము సమర్పించిన వారికి మాత్రమే సొమ్ము చెల్లించు వాగ్ధానముతో అర్జీదారుని ఆదేశించినారని , పేర్కొనుచూ అర్జీదారుని గౌరవ న్యాయవాది న్యాయస్థానమును ఒప్పించుటకు ప్రయత్నించెను .ఆ విధముగా చెప్పియుండి పేర్కొన్న ఆస్తిపై హక్కులేని మూడవ ప్రతివాది పక్షములో సొమ్ము విడుదల చేయుట ద్వారా , బ్యాంకు అధికారులు వారి వైఖరికి వ్యతిరేకంగా చర్య తీసుకున్నారు .వారసత్వ ధృవీకరణ పత్రము ఏ వ్యక్తి సమర్పించునో వారికి సొమ్ము చెల్లించబడునని ,ప్రతివాదులు 1 మరియు 2ల యొక్క ఆదేశములపై నోటీసు జారీచేసిన న్యాయవాది పేర్కొనుట నిజమే , కానీ మృతుని ఖాతాలో ఉన్న సొమ్మును , నామినీయైన శ్రీ సి .

ప్రతాపరెడ్డికి, సొమ్ము చెల్లింపు నిలుప చేయుటకు సరియైన న్యాయస్థానము నుండి ఏ ఉత్తర్వు లేనందున మరియు తేది. 04-06-2001 సమాధాన నోటీసు అందుకున్న తరువాత రిట్ అర్జీదారుడు అచేతనుడుగా ఉండుట వలన, ప్రతివాది/బ్యాంకు వేరు ఎంచుకొను అధికారము లేనందున, మూడవ ప్రతివాది పక్షములో సొమ్ము విడుదల చేసెనని , తేది.20-09-2011 సమాధాన నోటీసులో పేర్కొనబడినది. కానీ న్యాయవాది ద్వారా కానీ లేక కక్షిదారుని ఆదేశములపై న్యాయవాది , చేపట్టిన చర్యలు, చట్టప్రకారముగా ఉండవలెను. నోటీసులోని విషయములు న్యాయశాస్త్రమునకు మరియు పైన పేర్కొన చట్టమునకు వ్యతిరేకమైనవై యుండగా , దానినే అర్జీదారుడు అనుకూలముగా తీసుకొనజాలరు.అందువలన ఆ చర్యలో బ్యాంకు కక్షిదారుడు కానందు వలన వారసత్వ దృవీకరణ పత్రము పొందినంత మాత్రాన అది అర్జీ దారుని రక్షణకు రాకపోవచ్చును . మరియు సంరక్షదు అనగా నామినీకి మాత్రమే సొమ్ము చెల్లించవల్సి యుండును.

ఏ దృష్టి కోణములో వీక్షించినప్పటికీ , ఈ రిట్ పిటిషన్ లో విశిష్టత నాకు కనుపించుట లేదు.మరియు అది కొట్టివేయబడుటకు అర్హమైనది.

చట్టప్రకారము ఆమె అర్హురాలైనట్లయితే , దానిని నామినీ నుండి క్లెయిమ్ చేయుటకు అర్జీదారునికి స్వేచ్ఛని ఇస్తూ , రిట్ పిటిషన్ కొట్టి వేయబడినది . ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వులేదు. దానికి అనుబంధముగా , ఈ రిట్ పిటిషన్ లో ఏమైనా పిటిషన్లు ఉన్నట్లయితే అవి ముగించబడినవి.

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _

**సి. ప్రవీణ్ కుమార్, న్యాయమూర్తి**

తేదీ.04.02.2016

గమనిక:ఎల్ఆర్ కాపీని గుర్తించాలి.